# సంక్షేమ పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం


సూర్యాపేట పట్టణంలోని 8వ వార్డు కుసుమవారిగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

ఆత్మకూర్.ఎస్, నవంబర్ 17 : సంక్షేమ పాలన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యమని బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి అన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ దివ్యాంగులతో కలిసి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎంగా కేసీఆర్‌ను మంత్రిగా జగదీశ్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత దివ్యాంగులపై ఉన్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.6,016 అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు నయీమ్, మండల అధ్యక్షుడు గోగుల శేఖర్‌రెడ్డి, గుంటి శివ, మంచాల వెంకన్న, ఆరూరి మహేశ్, ఆంజనేయులు, గోకుల కళమ్మ, ఆరూరి ఉమా, బాబు, నర్సమ్మ, అరే నర్సిరెడ్డి, బండారు నాగరాజు పాల్గొన్నారు.

### దివ్యాంగులంతా ఏకమై మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించుకుంటా..

బొడ్రాయిబజార్ : గత ప్రభుత్వాలు చీదరించుకున్న దివ్యాంగులను ఆదరించి అక్కున చేర్చుకున్న బీఆర్ఎస్, మంత్రి జగదీశ్‌రెడ్డిని దివ్యాంగులంతా ఏకమై ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ నయీమ్, రాష్ట్ర నాయకుడు నేంద్ర మల్లారెడ్డి తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపును కోరుతూ కుడకుడ రోడ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.కె.అఖిల్, పేర్ల సోమయ్య, గార్లపాటి వెంకట్‌రెడ్డి, ప్రభుకుమార్, రామ్‌కుమార్, రవి, అజిజ్ పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

బొడ్రాయిబజార్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి జగదీశ్‌రెడ్డిని ప్రజలంతా ఆదరించి ఆశీర్వదించాలని 25వ వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రామ్మూర్తియాదవ్ కోరారు. పట్టణంలోని 25, 46వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని మంత్రి జగదీశ్‌రెడ్డి కేవలం తొమ్మిదిన్నరేండ్లలో చేసి చూపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఆకుల లవకుశ, 25, 46వ వార్డుల అధ్యక్షులు శ్రీపాది జానకిరాములు, ఆంగోతు బావ్‌సింగ్, నాయకులు కసనబోయిన వెంకన్న, పిడమర్తి మధు, బైరు వెంకన్న, ఉదయ్, మహేశ్, సతీశ్, మనోజ్, వీరేశం, వేణు, మద్దూరి సుధాకర్, పెండెం విజయ్, రంగారెడ్డి, రేపాల యాదగిరి, మేడి సాగర్, వెంకట్‌రెడ్డి, సంధ్య, రజిని, విజయలక్ష్మి, దేవేంద్రచారి, పద్మ, సుందర్, వినోద్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు ప్రజలను కోరారు. మండలంలోని బాలెంల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంగాని జనార్దన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామసాని శ్రీనివాస్‌నాయుడు, ఉప సర్పంచ్ చౌగోని సంతోశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ మామిడి వెంకటయ్య, నాయకులు పొంతటి మల్లారెడ్డి, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, తుమ్మకొమ్మ విజయ్, సాయిరి రమేశ్, రామకృష్ణ, పొడిశెట్టి వెంకన్న, షఫి, మస్తాన్, పాండు, మామిడి ప్రభాకర్ పాల్గొన్నారు.


ఆత్మకూర్.ఎస్ : కందగట్ల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి


పెన్‌పహాడ్ : కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అంజయ్య


సూర్యాపేట రూరల్ : బాలెంలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి


బొడ్రాయిబజార్ : 25వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ కవిత


సీసీ కెమెరాల ఏర్పాటుపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

## కౌంటింగ్ హాల్‌లో లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, నవంబర్ 17 : ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ లోపల, బయట, స్ట్రాంగ్ రూమ్స్ బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల కౌటింగ్ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు నియోజక వర్గాలకు నిర్దేశించిన చోట ఈ నెల 26 నాటికి లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటింగ్ హాల్‌లో 14 టేబుల్స్, ఆర్వో టేబుల్, గ్యాలరీలో నాలుగు లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఈడీఎం గఫ్ఫార్ పాల్గొన్నారు.

### జిల్లాకు చేరిన అదనపు బ్యాలెట్ యూనిట్లు

సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించేందుకు అదనంగా 570 బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు చేరినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంలో జిల్లాకు వచ్చిన అదనపు బ్యాలెట్ యునిట్లును ఆయన పరిశీలించి మాట్లాడారు. హైదరాబాద్ ఈసీఐఎల్ నుంచి వీటిని కంటెనర్‌లో తీసుకువచ్చినట్లు చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో గోదాంలో భద్రపరిచనట్లు, త్వరలోనే ఎఫ్ఎల్‌సీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, సివిల్ సప్లయ్ డీఎం రాంపతినాయక్, ఏఓ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

## సిబ్బంది కేటాయింపులు పక్కాగా ఉండాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, నవంబర్ 17 : ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్నందున ప్రణాళికాయుతంగా ముందుకు సాగాలని, జిల్లాలో పోలీస్ సిబ్బంది కేటాయింపులు పక్కాగా చూసుకోవాలని నియోజక వర్గ పోలీస్ నోడల్ అధికారులను, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశించారు. జిల్లాలో పోలీస్ బందోబస్తు నిర్వహణ, సిబ్బంది వినియోగానికి సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లాలోని డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రూట్ మొబైల్ టీమ్‌కు అనుబంధంగా స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పని చేయాలన్నారు. జిల్లాకు పెద్ద మొత్తంలో కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్రాల పోలీసులు వస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఎస్ఐ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ పని చేస్తుందని, సర్కిల్ పరిధిలో సీఐ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్యలు తలెత్తకుండా పనిచేసే ప్రక్రియలో పోలీసులతో పౌరుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీలు నాగభూషణం, ప్రకాశ్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఎన్నికల ఇన్‌స్పెక్టర్ మహేశ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, అశోక్, శివశంకర్, బ్రహ్మమురారి, రామలింగారెడ్డి, వీరరాఘవులు, రామకృష్ణారెడ్డి, రాము, రవికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, అర్మ్‌డ్ రిజర్వ్ ఆర్ఐ నారాయణరాజు, కమ్యూనికేషన్ ఎస్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులు

### రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పోచంపల్లి విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 17 : పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ, ఐశ్వర్య రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఆర్. రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో గద్వాల్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న డీసీపీ రాజేశ్ చంద్ర

యాదగిరిగుట్ట, నవంబర్ 17 : ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ రాజేశ్ చంద్ర తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంతోపాటు మల్లాపురంలో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉంటే హైల్ప్ లైన్ నంబర్ 1950, సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చునని సూచించాకె. కార్యక్రమంలో ఏసీపీ శివరాంరెడ్డి, సీఐలు రమేశ్, సురేందర్‌రెడ్డి, ఎస్ఐలు చంద్రశేఖర్, ఉదయ్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- న్యాయవాది రంజిత్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయవాది రంజిత్‌కుమార్

సూర్యాపేట అర్బన్, నవంబర్ 17 : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది కోకా రంజిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిర్మలా స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఓటు హక్కును అమ్ముకోవడం ద్వారా దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడుతుందన్న విషయాన్ని గుర్తించి ఇతరులకూ అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆనంద్‌రావు, న్యాయవాది వెంకటరత్నం, ట్రస్ట్ సభ్యురాలు నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.